క్లుప్తంగా...

కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్

కుషాయిగూడ: కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్‌గా బి. ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ రాచకొండ సీపీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ చేయగా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. అలాగే కుషాయిగూడ డీఐగా విధులు నిర్వహిస్తున్న పి.గురువారెడ్డిని స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ చేయగా అతడి స్థానంలో ఎవరినీ నియమించలేదు. ప్రవీణ్‌కుమార్ సోమవారం కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

సత్తా చాటిన విజయరత్న విద్యార్థులు



ఒలింపియాడ్‌లో మెడల్స్ సాధించిన విద్యార్థులు

బోడుప్పల్: జాతీయ, అంతర్జాతీయ స్థాయి 2022–23 సంవత్సరానికి గాను ఒలింపియాడ్ పరీక్షల్లో విజయరత్న విద్యార్థులు సత్తా చాటినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. పీర్జాదిగూడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 152 మంది విద్యార్థులు బంగారు మెడల్స్, 12 మంది విద్యార్థులు డిస్టింక్షన్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు.

గ్రామ దేవతలను పూజిస్తే అన్నీ శుభాలే



ప్రత్యేక పూజలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

మల్లాపూర్: గ్రామ దేవతలను పూజిస్తే అన్నీ శుభాలే కలుగుతాయని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. నాచారం గ్రామ బొడ్రాయి వార్షికోత్సవం వేడుకలకు శనివారం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ బొంతు రామోహ్మన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాగిరి మోహన్‌రెడ్డి , దంతూరి శ్రీనివాస్‌గౌడ్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

అల్వాల్: ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. కానాజీగుడ అంబేద్కర్‌నగర్‌లో నివాసముండే పద్మ ఆర్థిక ఇబ్బందులలో ఉండడంతో పాటు వింత వింతగా ప్రవర్తిస్తుండేది. మనస్థాపానికి గురైన పద్మ ఒంటిపై కిరోసిన్ పోసుకొని శనివారం ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి అదృశ్యం



సాయిక్రిష్ణ (ఫైల్)

అల్వాల్: విద్యార్థి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. కృపా కంప్లెక్స్ సాయిక్రిష్ణానగర్‌లో నివాసముండే టి. సాయిక్రిష్ణ (20) కాగా ఈ నెల 20వ తేదీన సిద్దిపేట్‌లోని శివంపేట్‌లో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్తున్నానని ఇంట్లో సోదరికి చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. అన్ని చోట్లా వెతికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి బీరప్ప శనివారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అనురాగ్ యూనివర్సిటీలో ఘనంగా ఎర్త్ డే



ఘట్‌కేసర్: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ)లో శనివారం ఎర్త్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో పోస్టర్ తయారీ, ప్రదర్శన, భూరక్షణ ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ సమీపంలోని చెరువు పరిసరాలను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీటీఓ డాక్టర్ మల్లేశ్, 50 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

మల్లాపూర్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



రామంతాపూర్ కులీ కుతుబ్ షాహీ మసీదులో..



ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా ముస్లింలు శనివారం ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నా.. పెద్దా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



రంజాన్ ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు



చర్లపల్లిలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



ఉప్పల్ బీరప్పగడ్డలో పేదలకు దస్తులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామంతాపూర్ ఇందిరానగర్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ శ్రీవాణి



వెంకటాపురం రాజీవ్‌నగర్ మసీద్ వద్ద..



రంజాన్ బందోబస్తులో నేరేడ్‌మెట్ సీఐ నర్సింహ్మస్వామి



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ మేకల సునీతరామయాదవ్

మైనార్టీల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ఉప్పల్: సర్వమతాల సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం సోదరులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

కుషాయిగూడ: మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌ల పరిధిలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్లపల్లి డివిజన్‌లో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దంపతులు పాల్గొనగా, హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అల్వాల్, వెంకటాపురం, నేరేడ్‌మెట్, మచ్చబొల్లారం, గౌతంనగర్ తదితర ప్రాంతాలలోని మసీద్‌లు, ఈద్గాలలో ఉదయం ఈదుల్‌ఫితర్ నమాజ్ చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్లాపూర్: నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన వస్త్రాలను ధరించి మసీదు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. మల్లాపూర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం

- 26 నుంచి సేకరణ
- ధాన్యం కొనుగోళ్లకు 11 కేంద్రాలు ఏర్పాటు

సాక్షి, మేడ్చల్ జిల్లా: యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యామంతా కొనుగోలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నెల 26 నుంచి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది. జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ ఆదేశాల మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

పెరిగిన వరి సాగు

జిల్లాలో యాసంగి సీజన్‌లో సాధారణ వరిపంట సాగు విస్తీర్ణం 10,454 ఎకరాలు కాగా, రైతులు మాత్రం 13,015 ఎకరాల్లో వరి పంట వేశారు. దీంతో వరి పంట దిగుబడి 33 వేల మెట్రిక్ టన్నులు రాగలదని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవటంతో పాటు పండించిన వరి ధాన్యానికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ధాన్యం సేకరణలో భాగంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించారు. టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, కాంటాలు, తేమ యంత్రాలు, గన్నీ బ్యాగులతో సహా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో గొదాముల్లోకి తరలించేందుకు రవాణా సౌకర్యాన్ని కల్పించారు. ఎండలు మండుతుండటంతో ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాగునీటి వసతితో పాటు షామియానాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని 11 ధాన్యం సేకరణ కేంద్రాల్లో 7.50 లక్షల గన్నీ బ్యాగులు అవసరమని జిల్లా పౌరసరఫరాల శాఖ అంచనా వేసినా అదనంగా 1.30 లక్షల గన్నీ బ్యాగులను రైతులకు అందుబాటులో ఉంచారు.



ధాన్యం సేకరణ కేంద్రాలివే..

జిల్లాలో 11 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేయాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ప్రతాపసింగారం, ఏదులాబాద్, మాదారం (ఘట్కేసర్ మండలం), కేశవరం,లక్ష్మాపూర్, ఉద్దమర్రి(మూడు చింతలపల్లి మండలం), మేడ్చల్ ,డబుల్‌పూరా, పూడూరు(మేడ్చల్ మండలం), శామీర్పేట్, కీసర మండల కేంద్రాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికార యంత్రాంగం పేర్కొంది.

యాసంగి ధాన్యమంతా కొంటాం

రైతులు పండించిన వరి ధాన్యాన్ని 11 కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో సేకరించేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ మేరకు సంబంధిత అధికారులు, రైతు ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాం. ఈ నెల 26 నుంచి ఘట్కేసర్ మండలంలోని ఏదులాబాద్, ప్రతాపసింగారం, మాదారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను లాంఛనంగా ప్రారంభిస్తాం.

- రాజేందర్, మేనేజర్ -జిల్లా పౌరసరఫరాల శాఖ



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉప్పల్ మిని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో బాగంగా మైథిలి ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యాంజలి, కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అంజనీ, తనుశ్రీ, తనిష్క, నాగమణి, సారిక, మహాశ్రీ, దేవిశ్రీ తదితరులు ప్రదర్శించి మెప్పించారు. –ఉప్పల్

అవార్డులు రావడం సంతోషంగా ఉంది



అవార్డులు అందుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ గార్డెన్ ఫెస్టివల్, మొదటి అర్బన్ ఫార్మింగ్ 2023 ఫెస్టివల్‌లో మల్లాపూర్ డివిజన్ లోని ఎలిఫెంట్ సర్కిల్, హిందూ శ్మశాన వాటికకు రెండు అవార్డులు దక్కాయి.ఈ అవార్డును ఈస్ట్ జోనల్ కమీషనర్ పంకజ మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... మల్లాపూర్‌కు రెండు అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు.

పలు గ్రామాల్లో వడగళ్ల వర్షం



పూడూర్‌లో కురుస్తున్న వర్షం

మేడ్చల్ రూరల్: ఉదయం నుండి ఎండ, ఉక్కపోత.. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం... ఈదురుగాలులు, చిరు జల్లులతో ప్రారంభం వర్షం క్షణాల్లో వడగళ్ల వర్షంగా మారింది. కొంతసేపటికే భారీ వర్షం... అరగంట పాటు కురిసిన వర్షం శాంతించడంతో మళ్లీ సూర్యుడు దర్శనమివ్వడంతో ఎండ వచ్చేసింది. వర్షం తగ్గిపోయింది అనుకునే లోపు మళ్లీ ఈదురు గాలులతో భారీ వర్షం ఇలా కాసేపు ఎండా... కాసేపు వర్షం వీటికి తోడు ఈదురు గాలులు మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో కనిపించాయి. మండలంలోని పూడూర్, మునీరాబాద్, రాజబొల్లారం,ఘనాపూర్, తదితర గ్రామాల్లో శనివారం సుమారు గంట వర్షం కురియడంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది.



కిష్టాపూర్‌లో రోడ్డు విరిగి పడ్డ చెట్లు

రజక వృత్తిదారుల మహాసభలను జయప్రదం చేయండి

ఉప్పల్: జనగామలో నిర్వహించనున్న రజక వృత్తి దారుల మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్‌లో రజక వృత్తి దారుల సంఘం మేడ్చల్–మల్కాజిగిరి ఉప్పల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 29, 30 తేదీల్లో జనగామ జిల్లాలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు, ఎస్ సుభద్ర. షట్టు రవి, ఎస్ యాదగిరి పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

కీసర: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేదలసంక్షేమానికి పెద్దపీటవేస్తున్నారని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన సునీత అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరడంతో మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ 2 లక్షల ఎల్‌ఓసి చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ బాధితకుటుంబసభ్యులకు అందజేశారు.

గడపగడపకు బీజేపీ

మేడ్చల్: గడపగడపకు కార్యక్రమాన్ని పట్టణ బీజేపీ నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీలో నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో బీజేపీ నాయకులు పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు.